స్కెచ్ :

# ★ మారని మనుష్యులు ★

తనకు జ్ఞానం తెలిసినప్పటినుంచీ రంగయ్య తెలుసు గోపాలానికి. కిర్రు చెప్పుల చప్పుడు వినబడ్డా, ఎడ్ల మెళ్ళో గంటలు వినబడ్డా "రంగయ్య వచ్చినట్లున్నాడే...." అనుకుంటూ వాకిట్లోకి పరుగెత్తుకొచ్చేవాడు. ఎదురుగా రంగయ్య కనబడే వాడు. తలపాగా, భుజంమీద చిరిగిన చొక్కా, నీరుకావి ధోవతి. అదే వేషం ఎప్పుడూ. రంగయ్య పిలిస్తే గబుక్కున ముందుకు ఉరికే వాడు. అతను ఎత్తుకుంటే కొండ ఎక్కినంత సంతోషం కలిగేది. గంభీరమైన ఆ కళ్ళమీద ఎత్తుగా పెరిగిన కనుబొమలు. దుబ్బు మీసాలు నోటిమీదకు జారి పెదిమల కదలిక కనిపించేదికాదు.

రంగయ్య ఎప్పుడు వచ్చినా వట్టి చేతులతో వచ్చేవాడు కాదు. పాలు, పెరుగు, వేరుసెనక్కాయలు.... ఏదో ఒకటి తెచ్చేవాడు. ధాన్యం తెచ్చినప్పుడు సరే సరి ఇల్లంతా కళకళలాడిపోతుంది. వాకిట్లో నిలబడ్డ రెండెడ్ల బండి మీదనుంచి ఎడ్ల బస్తా వీపుమీదకు లాక్కుని చరచరా అడుగులు వేసుకుని వస్తుంటే, భూమి ధన ధనా చప్పుడయ్యేది. బస్తాలోంచి ధాన్యం జుయ్యిమంటూ ధాన్యపు కొట్టులోకి జారుతుంటే సెలయేరు జీవనదిలో కలుస్తున్నట్లుండేది.

రంగయ్యంటే ప్రాణం గోపాలానికి. అప్పుడప్పుడు వాళ్ళ ఇంటికి పోతుండేవాడు. పొలానికిగూడా పోతూండేవాడు. నాట్ల సమయంలో రంగయ్యను చూస్తే భలే తమాషాగా ఉండేది. పైన ఎండ, ఒళ్ళంతా మట్టి అంటుకుని నీళ్ళతో కలిసి ఎండకి మెరిసేది. అసలే మట్టి రంగు మనిషి. అప్పుడు అతన్ని పొలంలో నిలబడ్డప్పుడు చూస్తే "ఆ మట్టిలో నుంచి తయారు చేసిన బొమ్మా...." అనిపిస్తాడు.

గోపాలం పెరిగి పెద్దవాడవుతుంటే రంగయ్య ముసలివాడై పోలేదు. శరీర దార్ఢ్యం ఏ మాత్రం తగ్గలేదు. కండలు మెలికలు తిరిగే ఉన్నాయి. అయితే నల్ల జుట్టు మాత్రం తెల్లబడింది. అంతే

గోపాలం హైస్కూలు చదువుదాటి కాలేజీ చదువుకు వచ్చాడు. పల్లెటూరి వాతావరణం నుంచి పట్టణంలో అడుగు పెట్టేటప్పటికి తన ప్రపంచం పెరిగి పెద్దదయింది. బిళ్ళంగోడు ఆటనుంచి క్రికెటు ఆటలోకి వచ్చాడు. చిన్ననాటిస్నేహితాలు మరుగునపడి కొత్తస్నేహితాలు ఏర్పడ్డాయి.

రచన :

**ఇసుకపల్లి దక్షిణామూర్తి**

రంగయ్య అయితే అక్కడే తనునమ్ముకున్న పొలంలోనే ఉండిపోయ్యాడు. బంగారం వంటి ధాన్యంపండించడం పండినధాన్యంలో కవులు ధాన్యం గోపాలం వాళ్ళంటికి రెండెడ్ల బండీమీదచేర వెయ్యటం మిగిలిన ధాన్యపు గింజలు ఏడాది పొడుగునా ఇంట్లో వాడకానికి సరిపోతాయి. గడ్డిగాదం గొడ్లకు సరిపోతుంది. పై రెండోపంట పెసర, మినుము వస్తుంది. ఇంట్లోపాడి కమ్మని పాలు పెరుగు. నెయ్యి. కడుపు నిండా తినడం. కమ్మగా నిద్రపోవడం పగలల్లా పనిచేస్తున్నప్పుడు ఒళ్ళు దాచుకోకుండా ఎలా పనిచేస్తాడో, రాత్రిళ్ళు అంత ఒళ్ళుతెలియకుండా నిద్రపోతాడు. వేరేఆలోచనలు, ఆవేదనలులేవు. సంసార బాధ్యతలు లేవనికాదు. మగపిల్లలు పెరిగి పెద్దవాళ్ళయితే వాళ్ళకి పొలం పనులు నేర్పాడు. ఆడపిల్లలకు మంచిసంబంధాలు చూసి పెళ్ళిళ్ళుచేశాడు. కష్టాలు వస్తే నిబ్బరంగావుండటం. ఎప్పుడూ అనిర్వచనీయమైన తృప్తి ముఖంలోకాంతి తళతళ

గోపాలం కాలేజీ చదువుల్లో చేరిన తర్వాత రంగయ్యనుగురించి రకరకాల ఆలోచనలు వచ్చాయి. రంగయ్య జీవితం యాంత్రికంగా నడుస్తున్నట్లు కనిపించింది. తనయితే పుస్తకాల్లో ఎన్నో విషయాలు చదువుకున్నాడు. సభల్లో ఎందరివో ఉపన్యాసాలు విన్నాడు. ప్రపంచంలో వస్తున్న విప్లవాత్మకమైన పరిస్థితుల్ని ఆకళింపుచేసుకోవటానికి ప్రయత్నించాడు. ఆవేదన, ఆందోళన ఎక్కువయ్యాయి. రంగయ్యకివి ఏమీ అక్కర్లేకపోవటం విచిత్రంగా కనిపించిందిగోపాలానికి. రంగయ్యది ధ్యేయం లేని జీవితం అనికూడా అనుకున్నాడు. తనుతెలుసుకున్న విషయాలన్నీ రంగయ్యకు చెప్పాలనీ అతనిలో చైతన్యం తీసుకురావాలనీ.... ఆ ప్రస్తావన ఎప్పుడన్నా తీసుకుని వస్తే "అయన్నీ నా కెందుకులెబ్బాయి గోపు.... నీ అసుమంటి చదువుకున్నోళ్ళకి గాని !" అనేవాడు. చికాకు వేసేది గోపాలానికి

దేశం అంటే తెలీదు. దేశానికిఎల్లలంటే తెలీదు. ప్రభుత్వం అంటే తెలీదు. దేశరక్షణంటే తెలీదు .... చైనావాళ్ళు యుద్ధానికి వచ్చారంటే తెలీదు. ఏదో యుద్ధానికి వచ్చారనిగాని ఎటునుంచివచ్చారు ఎంత ఆక్రమించుకున్నారు? వాళ్ళజాతి పూర్వచరిత్ర ఏమిటి? అందులో ఒక్క విషయమన్నా తెలియకపోవటం బాధగా తోచింది. ఇటువంటి మూర్ఖులు దేశం అంతానిండిపోతే దేశం బాగుపడేదెట్లాగో గోపాలానికి అర్థంకాలేదు. పరీక్షలయి యింటికివచ్చిన మర్నాడు ఆలోచిస్తూ పొలానికెళ్ళాడు. రంగయ్య మామిడిచెట్టు నీడలో వట్టినేలమీద విశ్రాంతిగా పడుకున్నాడు

(20వ పేజీ తరువాయి)

ఒకరోజు !చుట్ట వెలిగిస్తూ-" అయినా షయ్యా బండి బోల్తా పడటంవల్ల.... బోల్తా డిన మాస్నేహం ఒక దారిన పడిందోయ్ పంతులూ ! శేషయ్యకు దెబ్బలు తగలటం ఒకందుకు మంచిదే అయింది !" అని గట్టిగా నవ్వాడు శేషయ్య వైపు చూస్తూ. శేషయ్యకూడా నవ్వాడు.

మధు వాళ్ళిద్దరి వైపు చూస్తూ వుండి పోయాడు.

మరో పదిహేనురోజులు గడచి పోయాయి.... శేషయ్య పూర్తిగా కోలు కున్నాడు.... కొంచెం లేచి అటు - యిటు తిరుగుతున్నాడు.

"అయితే శేషయ్యా - ఆలస్యం అమృతం విషం అన్నారు. నీ అభిప్రాయ మేమిటి ?"

"ఏముంది రామనాథం ! యీ రోజుల్లో మన అభిప్రాయాల్తో పని వుండదు.... ఏమైనా వాళ్ళిష్టపడాలిగాని.... !"

'అదేంటి కొత్తగా మాట్లాడుతున్నావు' మన సాంప్రదాయాలు. కట్టుబాట్లు.... మనం యివన్నీ ఎలా మరచిపోతాం ?"

శేషయ్య నవ్వి ఊరుకున్నాడు.

"ఏది ఏమైనా యీ దీపావళిలోగానే జరగవలసింది జరిగిపోవాలి. రాధ నా యింటి కోడలుగా రావటానికి నిరాకరిస్తే యిన్నాళ్ళు బ్రతికిన బ్రతుకు వృథా."

శేషయ్యా ! యింకా నీకు తెలియదేమో మా వాడికి రాధ అంటే పంచప్రాణాలు !"

'కాని మా రాధకు ఒకటే ప్రాణం....'

యిద్దరు నవ్వుకున్నారు.

"ఛ, ఛ ! అదికాదు శేషయ్యా.... అవి మన కర్థంకావులే ! ఆఁ.... యివ్వాళ్ళే ముహూర్తం పెట్టిస్తాను.... అమ్మాయి నడుగు.... ఏఁ అంటుందో ?"

"అలాగే !"

"అబ్బ ! శేషయ్యా - నువ్వింత తొందరగా ఒప్పుకుంటావని కలలోకూడా అనుకోలేదు.... చూడు యీ పెళ్ళి ఎంత వైభవంగా జరుగుతుందో.... నా కలలు నిజమయ్యాయి ఏడి ! ఏమోయ్ పంతులు బాబు !" కేకేశాడు.

"లేడు ! మీ వాడికి చదువు చెప్పడానికే పోయి వుంటాడు !" అగి- "రామనాథం.... నిజంగా నా రాధ నీ యింట్లో సుఖపడ్తుందంటావా !" అడిగాడు రామనాథం నోరు తెరిచాడు.

"అదేమిటి శేషయ్యా ! నీకా అనుమానం ఎందుకొచ్చింది ? రాధ నీ కూతురేగాని నా కూతురు కాదంటావా ?.... నా యింట్లో నా రాధ సుఖపడదంటావా ? చెప్పు శేషయ్యా ! ఇంతవరకు నా బ్రతుకులో ఏం లోపముందో ?"

"అది కాదు రామనాథం.... తల్లిలేని పిల్ల... చిన్నప్పట్నుంచి ఎంతో గారాబంగా పెంచాను... దానికేం కష్టమొచ్చినా నేను సహించలేను - అందుకని !"

"ఆ విచారం పెట్టుకోకు నువ్వు... నాకు మాత్రం చెప్పుకోవలసిన వాళ్ళెవరున్నారంటావు...? రాధ నా యింటి కోడలు కావాలి... అదే పదివేలు... అంతే !" శేషయ్య యింకేం మాట్లాడలేకపోయాడు.

(సశేషం)

# మారని మనుష్యులు

(13వ పేజీ తరువాయి)

"రంగయ్యా...." గోపాలం మెల్లిగా పిలిచాడు. రంగయ్య వులిక్కిపడిలేచి "అబ్బాయిగారా... రండిరండి... ఎప్పుడొచ్చారు ఊరునుంచి..." అంటూ పలకరించాడు.

"నిన్నొకమాటఅడుగుతాను రంగయ్యా ఏమీ అనుకోకుండా సమాధానం చెబుతావా గోపాలం సూటిగా అడిగాడు

"ఆదేటండి.... అట్టా అంటరు. తమాషాగా మాట్టాడుతుండారే ఇయ్యాల...." అన్నాడు రంగయ్య. గోపాలం శరీరంలో వేడిరక్తం వురకలు పెట్టింది. దేశం అత్యవసర స్థితిలోవుంటే మామిడిచెట్టునీడలో నిశ్చింతగా పడుకున్న రంగయ్య అజ్ఞానాంధకారాన్ని ఎట్లా విదలగొట్టడం...." అనుకున్నాడు గోపాలం.

"దేశంఅంతా యుద్ధం గొడవలతో ఉడికివుంటే దేశరక్షణకై నడుంకట్టి ముందుకు దూకాలని వుండదా నీకు.... ఇవన్నీ తెలియకపోతే ఎట్లా రంగయ్యా" అన్నాడు గోపాలం ఆవేశంగా. రంగయ్య మీసాలు సర్దుకుని తాపీగా నవ్వాడు.

"అంతా ఉపన్యాలనిసికాఊరిమీదపడితే పొలంపని చూసేవాడెవడండి మా అయ్య అన్నట్టు రైతుకి పొలమేగాదుటండిఅన్నం పెట్టేతల్లి అనుకున్నా. దేశం అనుకున్నా. ఇంకోటిఅనుకున్నా...." అన్నాడు

(ఆకాశవాణి సౌజన్యంతో)




(Manufacturing Opticians)

శ్రీ కృష్ణావాచ్ అండ్ ఆప్టికల్ కంపెనీ

పటాభిమార్కెట్ : హైదరాబాద్ రోడ్

మచిలీపట్నం.